సమావేశము - VIII
వాల్యూము - I
నెం. 1

వెల : రూ. 9-00
24 సెప్టెంబర్, 2021
శుక్రవారం,
(శక సం. 1943,
భాద్రపద బ. 3)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. సభా సమక్షంలో ఉంచే పత్రాలు ... 1

2. సంతాప ప్రతిపాదనలు ... 2

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము - మొదటి రోజు)

శుక్రవారము, సెప్టెంబర్ 24, 2021

(సభ ఉ.గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

(Soon after the commencement of the House, as a customary practice, National Anthem was played)

MR.SPEAKER:- Please resume your seats. All the Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. "A copy of the Telangana Housing Board (Amendment) Ordinance, 2021 **(Telangana Ordinance No.1 of 2021)**, as required under clause 2(a) of Article 213 of the Constitution of India."

2. "A copy of Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Ordinance, 2021 **(Telangana Ordinance No.2 of 2021)**, as required under clause 2(a) of Article 213 of the Constitution of India."

3. "A copy of **the 3rd Annual Report of the Telangana State Film Development Corporation Limited for the Year, 2019-20,** as required under Section 394 (2) of the Companies Act, 2013."

4. "A copy of **the Annual Statement of Accounts of the Transmission Corporation of Telangana Limited for the Year, 2018-19,** as required under Section 394 of the Companies Act, 2013."

5. "A copy of **the 20th Annual Report of the Southern Power Distribution Company of Telangana Limited for the Year, 2019-20,** as required under Section 394 (2) of the Companies Act, 2013."

6. "A copy of **the 20th Annual report of the Northern Power Distribution Company of Telangana Limited for the Year, 2019-20,** as required under Section 395 of the Companies Act, 2013."

7. "A copy of **the 1st Annual Report of the Telangana State Tourism Development Corporation Limited for the Year, 2014-15,** as required under Section 394 of the Companies Act, 2013, along with reasons for delay."

8. "A copy of **the 6th Annual Report of the Telangana Power Finance Corporation Limited for the Year, 2019-20,** as required under Section 394 of the Companies Act, 2013."

9. "A copy of **the Audit Report of the Telangana Samagra Shiksha for the Year, 2019-20,** as per the Para No.6.1.7(h) of Manual on Financial Management and Procurement, Department of School Education and Literacy, Ministry of Human Resource Development, Government of India."

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the Eighth Session:

1. Sri Dharam Soth Redya Naik
2. Sri Mohd. Moazam Khan

3. Sri Hanmanth Shinde

4. Sri Manchireddy Kishan Reddy

MR.SPEAKER:- Now, I will take up Condolence Motions.

1. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కుంజా బొజ్జి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కుంజా బొజ్జి గారు 1985 నుండి 1989 వరకు, 1989 నుండి 1994 వరకు మరియు 1994 నుండి 1999 వరకు భద్రాచలం శాసనసభ నియోజక వర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ సాయుధ పోరాటములో పాల్గొని సీ.పీ.ఐ(ఎం) పార్టీలో చేరారు. జనం పక్షాన ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ గిరిజన ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారు. వీరు 2021, ఏప్రిల్ 12వ తేదీన మరణించారు. వీరి వయస్సు 95 సంవత్సరాలు.

2. ములుగు శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ అజ్మీరా చందూలాల్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ అజ్మీరా చందూలాల్ గారు 1981 నుండి 1985 వరకు జగ్గన్నపేట సర్పంచ్‌గా ఉన్నారు. వీరు 1985 నుండి 1989 వరకు, 1994 నుండి 1996 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మరియు 2014 నుండి 2018 వరకు ములుగు శాసనసభ నియోజకవర్గానికి తెలంగాణ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గిరిజన సంక్షేమ కమిటి అధ్యక్షులుగా పనిచేసారు. వీరు 1996 నుండి 1998 వరకు మరియు 1998 నుండి 1999 వరకు రెండు పర్యాయములు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు శ్రీ ఎన్.టి. రామారావు గారి కేబినెట్‌లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసారు. 2001 నుండి 2004 ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ ఛైర్మన్ గా పనిచేసారు. శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి కేబినెట్‌లో 2014 నుండి 2018 వరకు గిరిజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా పనిచేసారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2021, ఏప్రిల్ 15వ తేదీన మరణించారు. వీరి వయస్సు 67 సంవత్సరాలు.

3. కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గం మాజీసభ్యులు శ్రీ కేతిరి సాయిరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కేతిరి సాయిరెడ్డి గారు 1989 నుండి 1994 వరకు హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు తెలంగాణ తొలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని 6 నెలలు జైలు జీవితం గడిపారు. 1972 లో హుజూరాబాద్ మండలంలోని జూపాక గ్రామ సర్పంచ్‌గా, 1974 లో హుజూరాబాద్ సమితి అధ్యక్షుడిగా, 1982లో ఉమ్మడి కరీంనగర్ జడ్పీ ఛైర్మెన్ గా ఎన్నికయ్యారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2021, ఏప్రిల్ 23వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరాలు.

4. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కుంజా బిక్షం గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కుంజా బిక్షం గారు 1989 నుండి 1994 వరకు మరియు 1994 నుండి 1999 వరకు బూర్గంపాడు శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2021,

ఏప్రిల్ 24వ తేదీన మరణించారు. వీరి వయస్సు 65 సంవత్సరాలు.

5. కరీంనగర్ శాసనసభ నియోజకవర్గం మాజీసభ్యులు శ్రీ మేనేని సత్యనారాయణ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మేనేని సత్యనారాయణ రావు గారు ఉస్మానియా యూనివర్సిటీ నుండి బి.ఎ., ఎల్.ఎల్.బి పూర్తి చేసి న్యాయవాదిగా పనిచేశారు. వీరు 1969 నుండి 1971 వరకు జరిగిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1971 లో ప్రజా సమితి పార్టీ నుండి కరీంనగర్ లోక్‌సభ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. 1977 మరియు 1980 లోనూ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి తిరిగి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1980 నుండి 1983 వరకు ఏ.ఐ.సీ.సీ. ప్రధాన కార్యదర్శిగా, ఆరు రాష్ట్రాలకు పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. 2000 నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసారు. 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు కరీంనగర్ శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి కేబినెట్‌లో దేవాదాయ శాఖ మంత్రిగా, 2004 నుండి 2007 వరకు ఉన్నారు. వీరు 1990 నుండి 1994 వరకు మరియు 2007 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఛైర్మెన్ గా ఉన్నారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021, ఏప్రిల్ 27వ తేదీన మరణించారు. వీరి వయస్సు 87 సంవత్సరాలు.

11.10 ఉ. 6. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ మాచర్ల జగన్నాథం గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయజేస్తున్నది.

శ్రీ మాచర్ల జగన్నాథం గారు 1978 నుంచి 1983 వరకు, 1983 నుంచి 1984 వరకు వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2021, ఏప్రిల్ 30వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

7. మెదక్ జిల్లాలోని రామాయంపేట శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ రాజయ్యగారి ముత్యంరెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ రాజయ్యగారి ముత్యం రెడ్డి గారు 1978 నుంచి 1980 వరకు రామాయంపేట శాసనసభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకి ప్రాతినిధ్యం వహించారు. వీరు శాసన సభ్యుల ద్వారా ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తుకి కూడా ఎన్నికయ్యారు. అలాగే మెదక్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ప్రజలకు సేవలందించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2021, మే 3వ తేదీన మరణించారు. వీరి వయస్సు 97 సంవత్సరాలు.

8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ బొగ్గారపు సీతారామయ్యగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ బొగ్గారపు సీతారామయ్య గారు 1978 నుంచి 1983 వరకు సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకి ప్రాతినిధ్యం వహించారు. వీరు సిబిఐ మరియు సిఐడి కోర్టులలో సీనియర్ అడ్వకేట్‌గా పని చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021, మే 7వ తేదీన మరణించారు. వీరి వయస్సు 93 సంవత్సరాలు.

9. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ చేకూరి కాశయ్యగారి

మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

ప్రముఖ గాంధేయ వాది, తెలంగాణ తొలి ఉద్యమకారుడు శ్రీ చేకూరి కాశయ్యగారు 1972 నుంచి 1978 వరకు పాల్వంచ శాసనసభ నియోజకవర్గం నుంచి , 1978 నుంచి 1983 వరకు కొత్తగూడెం శాసనసభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకి ప్రాతినిధ్యం వహించారు. వీరు రెండు పర్యాయాలు కొత్తగూడెం సమితి అధ్యక్షులుగా పని చేశారు. 1987 నుంచి 1992 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పని చేశారు. ఖమ్మంలో గురుదత్త ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రకృతి వైద్యాన్ని పరిచయం చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2021, మే 25 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 89 సంవత్సరాలు.

వీరందరి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(రెండు నిమిషాలపాటు సభ మౌనం పాటించింది)

MR.SPEAKER:- Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Monday, the 27th September, 2021.

(The House, then adjourned at 11.14 a.m. to meet again at 10.00 a.m. on Monday, the 27th September, 2021)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."